07.07_Thur-Tharanam 1-8.qxd 7/6/2024 6:26 PM Page 1




www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

ఆదివారం జూలై 07 2024

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - గ్రీష్మ

ఋతువుఆషాఢ మాసం - శుక్ల పక్షం

తిథి: విదియ తె 4.25 వరకువారం: ఆదివారం

(భానువాసరే)నక్షత్రం: పుష్యమి

యోగం: హర్షణంకరణం: బాలువ

వర్జ్యం:మ. 1.29-3.09

దుర్ముహూర్తము:సా.4.50-5.42

రాహుకాలం:సా.4.30 - 6.00

యమగండ/కేతుకాలం:మ12.00 - 1.30

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 262 వైఎస్ఆర్/కడప ఆదివారం 07 జూలై 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 262 YSR/KADAPA Sunday, 07 July 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# భారత్ నుంచి ఆస్ట్రియా పర్యటిస్తోన్న మూడవ ప్రధానిగా మోడీ

ఢిల్లీ : జులై 06. (తరణం బ్యూరో)జూలై 8, 9 తేదీల్లో ప్రధాని నరేంద్ర మోడీ రష్యాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో అధ్యక్షుడు పుతిన్‌తో పలు అంశాలపై చర్చించనున్నారు. రష్యా పర్యటన అనంతరం ప్రధాని మోడీ జూలై 9, 10 తేదీల్లో ఆస్ట్రియాలో పర్యటించనున్నారు.భారత్ నుంచి 41 ఏళ్ల తర్వాత ఆస్ట్రియాలో పర్యటించనున్న మూడవ ప్రధానిగా మోడీ నిలిచారు. ఆస్ట్రియా ఛాన్సలర్ ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ ఈ పర్యటనకు వెళ్తున్నారు. ప్రధాని మోడీ ఆస్ట్రియాలో పర్యటించడం ఇదే తొలిసారి.ఈ సమయంలో ఆస్ట్రియా అధ్యక్షుడిని కూడా కలుస్తారని విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాత్రా వెల్లడించారు. ఆస్ట్రియా అధ్యక్షుడు అలెగ్జాండర్ వాన్‌డెర్, ఛాన్సలర్ కార్ల్ నెహామర్‌తో ప్రధాని సమావేశమవుతారు. భారత, ఆస్ట్రియా వ్యాపారవేత్తలను ఉద్దేశించి మోదీ, ఆస్ట్రియా ఛాన్సలర్ ప్రసంగించనున్నారు. దీని తర్వాత ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలను పెంచేందుకు ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో కూడా మాట్లాడనున్నారు.గతంలో ఇద్దరు ప్రధానులుగతంలో ఆస్ట్రియా పర్యటన విషయానికి వస్తే.. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 1971, 1983 సంవత్సరాల్లో ఈ దేశంలో పర్యటించారు. అలాగే, దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కూడా 1955లో ఈ దేశాన్ని సందర్శించారు. నవంబర్ 1999లో అప్పటి భారత రాష్ట్రపతి ఆర్‌కే నారాయణన్ ఆస్ట్రియాను సందర్శించారు. ఆ తర్వాత మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ 2011లో ఆ దేశంలో పర్యటించారు. 2014లో మోడీ ప్రధాని అయినప్పటి నుంచి ఆస్ట్రియాతో సత్సంబంధాలను కొనసాగిస్తున్నారు.తన మొదటి పదవీకాలంలో జూన్ 2, 2017న సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఫోరమ్ సందర్భంగా అప్పటి ఆస్ట్రియన్ ఛాన్సలర్



క్రిస్టియన్ కెర్న్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు. నిజానికి, భారత్, ఆస్ట్రియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం నిరంతరం పెరుగుతూ వస్తోంది. ఆస్ట్రియా భారతదేశానికి యంత్రాలు, ఆటోమోటివ్ భాగాలు, రసాయనాలను ఎగుమతి చేస్తుంది. అలాగే, మన దేశం నుంచి ఆస్ట్రియాకు వస్త్రాలు, ఫార్మాస్యూటికల్స్, రసాయనాలను ఎగుమతి జరుగుతోంది. ఈ సమావేశం ద్వారా సాంకేతికత మరియు పునరుత్పాదక ఇంధన రంగాలలో మరింత సహకారానికి అవకాశం ఉండబోతోంది.

# చంద్రబాబు, రేవంత్‌రెడ్డికి శుభవార్త వినిపించిన నరేంద్రమోడీ



ఢిల్లీ : జులై 06 (తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు మధ్య ప్రస్తుతం ఉన్న నాలుగు లైన్ల రహదారిని త్వరలోనే 12 లైన్లకు విస్తరించబోతున్నారు.ఈ రహదారి పొడవు మొత్తం 576 కిలోమీటర్లు కాగా తెలంగాణలో 210 కిలోమీటర్లు, ఏపీలో 260 కిలోమీటర్లు, కర్ణాటకలో 106 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ రెండు మహానగరాల మధ్య ఈ రహదారిలో ప్రయాణించాలంటే తీవ్రమైన రద్దీ నెలకొంటుంది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.మారనున్న రాయలసీమ ముఖచిత్రంరెండూ అభివృద్ధి చెందిన నగరాలే కాబట్టి వీటిల్లో పలు ఐటీ కంపెనీలు, పెద్ద పెద్ద కంపెనీలు కొలువుదీరాయి. హైదరాబాద్-బెంగళూరు మధ్య ప్రతి రోజు వేలసంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రహదారిని విస్తరించంతోపాటు దీని వెంబడి ఎకానమీ జోన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. వాటికి ప్రోత్సాహకాలు కూడా అందించబోతున్నారు.ఈ రోడ్డు విస్తరణ వల్ల ప్రధానంగా రాయలసీమ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఏర్పడింది. ఈ హైవే మన రాష్ట్రంలో కర్నూలు నుంచి ప్రారంభమై శ్రీసత్యసాయి జిల్లాలోని కొండికొండ వద్ద ముగుస్తుంది. కర్నూలు, డోన్, గుత్తి, అనంతపురం, పెనుకొండ మీదుగా వెళ తుంది. ఈ రోడ్డువల్ల రాయలసీమ ముఖచిత్రమే మారిపోనుంది.విభజన చట్టంలో పేర్కొన్నట్లుగాఏపీ ప్రభుత్వం హైదరాబాద్ నుంచి అమరావతి మధ్య కొత్తగా ఎక్స్ ప్రెస్ వే నిర్మించాలని కోరగా కేంద్రం అంగీకారం తెలిపింది. ప్రస్తుతం హైదరాబాద్-అమరావతి మధ్య 220 కిలోమీటర్ల దూరం ఉంది. కొత్త రహదారితో ఈ రెండు నగరాల మధ్య 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. దీనివల్ల ప్రస్తుతం విజయవాడ-హైదరాబాద్ హైవేపై ఒత్తిడి తగ్గుతుంది. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే నిర్మించాలని ఏపీ ప్రభుత్వం కోరుతోంది. విభజన హామీ చట్టంలోను దీని ప్రస్తావన ఉండటంతో అంగీకరిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.

# బందరులో బీపీసీఎల్ రిఫైనరీ

విజయవాడ జులై 06 (తరణం బ్యూరో)కృష్ణాజిల్లా మచిలీపట్నంలో బీపీసీఎల్ సంస్థ రిఫైనరీ ఏర్పాటుకు అడ్డంకులు తొలగిపోయాయి.రిఫైనరీ ఏర్పాటు రేసులో ఉన్న ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టిన ఏపీ ఈ సదవకాశాన్ని అందిపుచ్చుకుంది. పెరుగుతున్న ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(బీపీసీఎల్) కొత్తగా బందరులో రిఫైనరీని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. ఏడాదికి 12 మిలియన్ టన్నుల(ఎంఎంటీపీఏ) సామర్థ్యంతో దీన్ని ఏర్పాటు చేయనున్నారు. దీనికోసం సుమారు రూ.60 కోట్లు వరకు బీపీసీఎల్ వ్యయం చేయనుంది. ఈ రిఫైనరీని తమ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని యూపీ, గుజరాత్ ప్రభుత్వాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. అయితే రిఫైనరీని ఏపీలోనే ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు గట్టి పట్టుదలతో ఉన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన గురువారం పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీపసింగ్ పూరిని కలిసిన సమయంలో రిఫైనరీని ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 93(4) ప్రకారం ఏపీలో పెట్రోలియం రిఫైనరీని ఏర్పాటు చేయాల్సి ఉందని గుర్తుచేశారు. దీనిపై కేంద్ర మంత్రి కూడా సానుకూలంగా స్పందించారు. వచ్చే కేంద్ర బడ్జెట్‌లో ఈ మేరకు ప్రకటన వెలువడే అవకాశం ఉంది. దీన్ని నాలుగేళ్లలో పూర్తిచేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మచిలీపట్నంలో సుమారు 3 వేల ఎకరాల భూమిని రిఫైనరీ కోసం కేటాయించనున్నారు. దేశీ ఇంధన అవసరాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. 2023 లో 223.021 మిలియన్ టన్నుల డిమాండ్ ఉండగా 2024లో అది 233.276 మిలియన్ టన్నులకు పెరిగింది. పెరుగుతున్న ఇంధన అవసరాల దృష్ట్యా ప్రస్తుతం దేశానికి ఉన్న 252 ఎంఎంటీపీఏ సామర్థ్యాన్ని 2030కి 450 ఎంఎంటీపీకి పెంచుకోవాలని భావిస్తున్నారు. అందులో భాగంగా తొలుత భారీ రిఫైనరీని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావించింది.



మహారాష్ట్రలోని రత్నగిరిలో 60 ఎంఎంటీపీఏ సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ పెట్రోకెమికల్స్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని భావించారు. పర్యావరణ, భూసేకరణ సమస్యలు రావడంతో ఇది పట్టాలెక్కలేదు. దీంతో చిన్న రిఫైనరీల ఏర్పాటుకు మొగ్గ చూపుతున్నారు. బీపీసీఎల్ సంస్థకు ప్రస్తుతం ముంబై (మ హారాష్ట్ర), కొచ్చి (కేరళ), బినా (మధ్యప్రదేశ్)ల్లో మూడు రిఫైనరీలున్నాయి. వీటి వార్షిక సామర్థ్యం 36 ఎంఎంటీపీఏ. 2029 నాటికి తన రిఫైనరీ సామర్థ్యాన్ని 45 ఎంఎంటీపీఏకు పెంచుకునేందుకు బీపీసీఎల్ ప్రయత్నాలు చేస్తోంది. నాలుగో రిఫైనరీని ఏపీలో ఏర్పాటు చేసే దిశగా అడుగులు పడుతున్నాయి.

# మరోసారి చంద్రబాబును హెచ్చరిస్తున్నా:

**జగన్**



వైఎస్సార్, జులై 06 (తరణం బ్యూరో): రాష్ట్రంలో మునుపెన్నడూ లేని చెడు సంప్రదాయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాంది పలికారని, వెంటనే ఆపకపోతే భవిష్యత్తులో అదే వాళ్లకూ టీడీపీకి తిప్పికొడుతుందని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి హెచ్చరించారు.టీడీపీ శ్రేణుల దాడిలో గాయపడి రిమ్స్‌లో చికిత్స పొందుతున్న పార్టీ కార్యకర్తను శనివారం పరామర్శించిన జగన్.. ఆస్పత్రి బయట మీడియాతో మాట్లాడారు. "వైఎస్సార్‌సీపీకి ఓటేశారని 20 ఏళ్ల పిల్లాడిని దారుణంగా కొట్టారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి ఘటనలు జరగలేదు. చంద్రబాబు రాష్ట్రంలో భయాకన వాతావరణం సృష్టిస్తున్నారు. శిశుపాలుడి పాపాల మాదిరి ఆయన పాపాలు పండుతున్నాయి. అధికారం మారిన రోజున.. ఆ పాపాలు తన చుట్టుకుంటాయని చంద్రబాబు గుర్తించాలి" అని వైఎస్ జగన్ అన్నారు. చంద్రబాబు మోసపూరిత వాగ్దానాల వల్లే పది శాతం ఓట్లు పడ్డాయన్న జగన్.. రైతు భరోసా, నిరుద్యోగ భృతి ఏమైందని నిలదీశారు. దాడులపై కాకుండా ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని, నాయకులుగా ఉన్న మనం ఎప్పుడూ ఇలాంటి దాడుల సంస్కృతిని ప్రో[illegible]త్సహించే పరిస్థితి రాకూడదని చంద్రబాబుకి జగన్ హితవు పలికారు.వేంపల్లెలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ కార్యకర్త అజయ్‌కుమార్‌రెడ్డిపై టీడీపీ శ్రేణులు దాడి చేశాయి. ఈ దాడిలో అజయ్ తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఆయన్ను కడప రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. వైఎస్సార్ జిల్లా మూడు రోజుల పర్యటనకు వచ్చిన జగన్ కార్యకర్త దాడి గురించి తెలుసుకున్నారు. నేరుగా కడప ఎయిర్‌పోర్ట్ నుంచి రిమ్స్‌కు వెళ్లారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ తరఫున అవసరమైన సాయం చేస్తామని అజయ్‌కు ఆయన భరోసా ఇచ్చారు.

# అగ్నిపథ్ అభ్యర్థుల వయోపరిమితి పెంచాలి.

**. కేంద్రానికి ఆర్మీ సూచనలు**

నేషనల్ జులై 06. (తరణం బ్యూరో): అగ్నిపథ్ అభ్యర్థుల ఎంపిక విషయంలో కేంద్రానికి ఆర్మీ అధికారులు పలు సూచనలు చేయనున్నారు. అభ్యర్థుల గరిష్ఠ వయోపరిమితిని పెంచాలని కోరనున్నట్లు తెలిపారు.ఇప్పటికే అగ్నిపథ్ అభ్యర్థులకు 21 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితి ఉండగా.. దాన్ని 23 ఏళ్లకు పెంచాలని ఆర్మీ అధికారులు కేంద్రానికి ప్రతిపాదనలు పంపనున్నారు. అయితే, వయోపరిమితి పెంచితే సాయుధ దళాల్లో సాంకేతిక ఉద్యోగాలను డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు పొందే అవకాశాలు అధికంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రస్తుతం అగ్నిపథ్ ద్వారా చేరిన వారిలో కేవలం 25 శాతం మంది సర్వీస్ కొనసాగిస్తున్నారు.కాగా.. నాలుగేళ్ల తర్వాత కనీసం 50 శాతం మందిని కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరనున్నారు. ఇదే జరిగితే కొన్ని ప్రత్యేకమైన విభాగాల్లో మ్యాన్ పవర్ కొరత తగ్గించవచ్చని ఆర్మీ అధికారులు అభిప్రాయపడ్డారు. సైన్యం మరింత శక్తిమంతంగా ఉండాలంటే ఈ మార్పులు అవసరమని అన్నారు. మరోవైపు, అగ్నిపథ్ పథకం కింద



త్రివిధ దళాల్లో పదిహేడున్నరేళ్ల నుంచి 21 ఏళ్ల వయసు గల అభ్యర్థుల నియామకం జరుగుతోంది. నాలుగేళ్ల సర్వీస్ పూర్తి అయిన తర్వాత కేవలం 25 శాతం మందిని మాత్రమే కొనసాగిస్తున్నారు. రెగ్యులర్ అయిన వారికి మరో 15 ఏళ్ల పాటు సర్వీస్ పొడిగించనున్నారు.

# చదువుతోపాటు విజ్ఞానాన్నిప్రతి విద్యార్థి పెంపొందించుకోవాలి...

## ఏవో శివకుమార్ తల్లిదండ్రులు జ్ఞాపకార్థంతో పదోవ తరగతి విద్యార్థులకు 25వేలు నగదు డిప్యూటీ డి.ఈ. ఓ ప్రసన్నలక్ష్మి, ఏవో శివకుమార్, వైస్ ఎంపీపీ, చేతుల మీదగా పంపిణీ..



నెల్లూరు జూలై 6(తరణం బ్యూరో )చదువుతోపాటు విజ్ఞానాన్ని ప్రతి విద్యార్థి పెంపొందించుకోవాలని ఉప విద్యాశాఖాధికారిణి ప్రసన్న లక్ష్మి సూచించారు.సైదాపురం మండలంలోని ఊటుకూరు ఉన్నత పాఠశాలలో గతేడాదిలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సైదాపురంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న శివకుమార్ సహకారంతో నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. సైదాపురం మండలంలోని ఊటుకూరు ఉన్నత పాఠశాలలో 2023-24 సంవత్సరంలో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన దొడ్ల అమృత, తిరకాల గగన సింధు,సయ్యద్ ఆరీఫ్ లకు 6వేలు, 5వేలు, 4వేలు వంతున, అలాగే తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు పోలిశెట్టి వెన్నెలకు 3వేలు, షేక్ ముస్లిహాకు 2వేలు వంతున అందించారు. ఈ నగదు ప్రోత్సాహక బహుమతులను సైదాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న శివకుమార్.. తన తల్లిదండ్రులు సరోజిని, పురుషోత్తంల జ్ఞాపకార్థం అందజేశారు. పాఠశాల విద్యార్థులకు శివకుమార్ తనవంతుగా 25 వేల రూపాయలను అందజేసి వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఉప విద్యాశాఖాధికారి ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ... విద్యార్థులు ఉన్న తంగా చదివేందుకు దాతలు చేయూత అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు.సమాజంలో అందరినీ గౌరవించాలని ఆమె వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎం.ఈ.వోలు దయాకర్, సుప్రియ, కార్యదర్శులు చంద్రమోహన్, శ్రీనివాసులు,ప్రదానోపాద్యాయులు లక్ష్మీ కాంతారావు, మండల ఉపాధ్యక్షుడు బాస్కర్ రావు, న్యాయవాది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 16 నుంచి తాళ్లపాక చెన్నకేశవ, సిద్దేశ్వర స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు




రాజంపేట.జూలై.6 (తరణం ప్రతినిధి) పద కవితా పితామహుడు అన్నమాచార్యులు ఆరాధ్య దైవం పూజించిన శ్రీ చెన్నకేశవ, సిద్దేశ్వర స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 16 నుంచి 27వ తేదీ వరకు జరగనున్నాయని తాళ్లపాక ఆలయాల పర్యవేక్షణ అధికారి బాలాజీ తెలిపారు. ఇందులో భాగంగా చెన్నకేశవ స్వామి, సిద్దేశ్వర స్వామి వార్ల ఆలయాలలో ఈ వేడుకలు వేరువేరుగా జరగనున్నాయని చెప్పారు. 16వ తేదీ మంగళవారం సాయంత్రం ఈ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ రెండు ఆలయాలలో 10 రోజులపాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా స్వామివార్లకు ఉదయం సాయంకాల వేళల్లో వివిధ రకాల వాహన సేవలు నిర్వహించనున్నామని వివరించారు. చెన్నకేశవ స్వామి ఆలయంలో 17 న ఉదయం ధ్వజారోహణం, సాయంత్రం శేష వాహనం, 18న ఉదయం పల్లకి సేవ, సాయంత్రం హంస వాహనం, 19 ఉదయం పల్లకీ సేవ, సాయంత్రం సింహ వాహనం, 20న ఉదయం పల్లకీ సేవ, సాయంత్రం హనుమంత వాహనం, 21న ఉదయం మోహినీ అవతారం, సాయంత్రం గరుడ వాహన సేవలు ఉంటాయన్నారు. 22న సాయంత్రం 6 గంటల నుంచి శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వర స్వామి వార్ల ఆర్జిత కళ్యాణోత్సవం, అనంతరం గజవాహన సేవ నిర్వహించబడుతుందన్నారు. 23వ తేదీ సాయంత్రం రథోత్సవం, 24వ తేదీ సాయంత్రం అశ్వవాహన సేవలు ఉ ంటాయన్నారు. 25న ఉదయం చక్రస్నానం, సాయంత్రం ధ్వజావరోహణం, 27న ఉ దయం స్నపన తిరుమంజనం, సాయంత్రం పుష్పయాగాలు ఉంటాయన్నారు. అదేవిధంగా సిద్దేశ్వర స్వామి వారి ఆలయంలో 17న ఉదయం ధ్వజారోహణం, సాయంత్రం హంస వాహనం, 18 ఉదయం పల్లకీ సేవ, సాయంత్రం చంద్రప్రభ వాహన సేవ, 19 ఉదయం పల్లకీ సేవ, సాయంత్రం చిన్న శేష వాహనం, 20 ఉదయం పల్లకీ సేవ, సాయంత్రం సింహ వాహనం, 21న ఉదయం పల్లకి సేవ, సాయంత్రం నంది వాహనం, 22న సాయంత్రం 6 గంటలకు ఆర్జిత కళ్యాణోత్సవం, గజ వాహన సేవలు, 23న సాయంత్రం పల్లకీ సేవ 24న సాయంత్రం పార్వేట ఉ త్సవం, 25న ఉదయం వసంతోత్సవం, త్రిశూల స్నానం, సాయంత్రం ధ్వజావరోహణం, 26 న ఉదయం స్నపన తిరుమంజనం, సాయంత్రం పుష్పయాగములతో ఈ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయని తెలిపారు కావున భక్తులు విరివిగా బ్రహ్మోత్సవాల్లో పాల్గొని చెన్నకేశవ స్వామి, సిద్దేశ్వర స్వామి వార్ల కరుణాకటాక్ష వీక్షణాలకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# ఉచిత ఇసుక కొరకు పెన్నానదిని పరిశీలిన



సిద్ధవటం జూలై 6(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఉచిత ఇసుక సరఫరా చేసేందుకు సిద్ధవటం మండలం జ్యోతి గ్రామపంచాయతీ పెన్నా నది పరివాహ ప్రాంతాలలో శనివారం ఉ న్నత అధికారుల ఆదేశాల ప్రకారం జూలై, 8 తేదీ నుండి ఇసుక రవాణా జరుపుటకు డంపింగ్ ప్రదేశాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో మైనింగ్ ఇన్స్పెక్టర్,విమల మండల తాసిల్దార్ మురాద్వావలీ డిప్యూటీ తాసిల్దార్ అనురాధ వీఆర్వో శ్యాంబాబు పాల్గొన్నారు మండల తాసిల్దార్ మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం జ్యోతి గ్రామంలో శివాలయం వద్ద (2) ఇసుక డంపింగ్ రీచ్ లను పరిశీలించామని ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఇసుక రవాణా పై తెలియజేస్తామని అన్నారు

# ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డు, స్వర్ణాల చెరువు అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభిస్తాం

## తొలి దశలో ప్రాథమిక స్థాయి పనులను పూర్తి చేస్తాం
## అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించి
## నిర్ణయం తీసుకుంటాంమంత్రి నారాయణ





నెల్లూరు, జులై 6(తరణం బ్యూరో )నగరంలోని ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డు, స్వర్ణాల చెరువు ఘాట్ వద్ద నిలిచిపోయిన అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శు క్రవారం సాయంత్రం నెల్లూరు నగరంలోని స్వర్ణాల చెరువు, ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డు పరిసర ప్రాంతాలను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా గతంలో చేపట్టిన పనులు, ప్రస్తుతం చేపట్టాల్సిన అభివృద్ధి పనులను కమిషనర్ వికాస్, నుడా విసి బాపిరెడ్డి మంత్రికి వివరించారు. చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించేందుకు ఏదైనా కెమికల్ ప్రక్రియ ఉ ందేమోనని తెలుసుకోవాలని, లేకుంటే జెసిబిలతో తొలగించేందుకు ఎంత ఖర్చవుతుందో అంచనా వేయాలని సూచించారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 2014-19 మధ్యలో ప్రారంభించి ఆగిపోయిన పనులను త్వరలో పూర్తి చేసేందుకు ప్రణాళికలు తయారుచేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. 2014-19లో తమ ప్రభుత్వ హయాంలో నెల్లూరు నగర అభివృద్ధికి నుడా ఆధ్వర్యంలో 30 కోట్లను మంజూరు చేయగా, 24 కోట్లు ఖర్చు పెట్టి నెల్లూరు నగరంలో పార్కులు, నెక్లెస్ రోడ్డు, స్వర్ణాల చెరువు అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. అనంతరం పనులు నిలిచిపోయాయన్నారు. మళ్లీ నిలిచిపోయిన అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు కృషి చేస్తామని మంత్రి చెప్పారు. 50 కోట్లతో అభివృద్ధి పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కమిషనర్ వికాస్ ప్రతిపాదనలు సిద్ధం చేశారని, వీటిపై సమీక్షించి నిర్ణయం తీసుకుంటామన్నారు. తొలి దశలో నెక్లెస్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో గుర్రపు డెక్క, కంప చెట్లను తొలగించడం, వీధిలైట్లు మరమ్మత్తులు, విగ్రహాలకు పెయింటింగ్, మరమ్మత్తులు, పగిలిపోయిన గ్రానైట్ స్థానంలో నూతనంగా గ్రానైట్ ఏర్పాటు మొదలైన ప్రాథమిక పనులను చేపడతామని చెప్పారు. రెండో దశలో స్వర్ణాల చెరువులో బోటింగ్, వాటర్ స్పోర్ట్స్, సుందరీకరణ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నెల్లూరు ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తప్పకుండా నెరవేరుస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. మంత్రి వెంట కమిషనర్ వికాస్, నుడా వీసీ బాపిరెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మేయర్లు భాను శ్రీ, అనురాధ, స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, విజేత రెడ్డి, కార్పొరేషన్ అధికారులు ఉన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు



(అనకావల్లి.జూలై 06,తరణం ప్రతినిధి)హరిపాలెం వందలాపల్లి లో వలసి ఉన్న శ్రీ పద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 17,వ వార్షికోత్సవం సంధర్భంగా "సమరసతా సేవ ఫౌండేషన్ " ఎలమంచిలి ఖండ సంయోజకులు బి వి రమణ, ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ వెంకటేశ్వర ఆధ్యాత్మిక సేవా సంఘం ఆధ్వర్యంలో ఉదయం నుండి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు,మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు,సాయంత్రం 5 గంటల నుండి శ్రీ భగీరథమ్మ కోలాటం బృందం వారిచే కోలాటం భజనలతో స్వామివారి ఊరేగింపు ఏర్పాట్లు చేశారు. వెంకటేశ్వర ఆధ్యాత్మిక సేవా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎ పి ఎం ఎఫ్ కు అసెంబ్లీ మీడియా కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలి

## -రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం , హక్కుల సాధన కోసం ఎ పి ఎం ఎఫ్ కీలకపాత్ర
## -స్పీకర్ కు ఢిల్లీబాబురెడ్డి వినతి



అమరావతి, జూలై 06(తరణం ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ శాసనసభ మీడియా అడ్వయిజరీ కమిటీలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఎ పి ఎం ఎఫ్)కు ప్రాతినిధ్యం కల్పించాలని ఎ పి ఎం ఎఫ్ ప్రధాన కార్యదర్శి పి. ఢిల్లీబాబురెడ్డి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు ఢిల్లీబాబురెడ్డి సారధ్యంలోని ఎ పి ఎం ఎఫ్ ప్రతినిధి బృందం అసెంబ్లీ ఛాంబరులో స్పీకర్ అయ్యన్నపాత్రుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడికి ఎ పి ఎం ఎఫ్ తరపున వినతిపత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, న్యూస్ ఏజన్సీస్, వెబ్ మీడియా, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ తరపున రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం, హక్కుల సాధన కోసం ఎ పి ఎం ఎఫ్ కీలకపాత్ర పోషిస్తున్న విషయాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడి కి ఢిల్లీబాబురెడ్డి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎ పి ఎం ఎఫ్ ను రికగ్నైజ్ చేయడంతో జర్నలిస్టుల వృత్తిపరమైన అన్ని కమిటీలలో కూడా ప్రాతినిధ్యం కల్పించిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వం ఎ పి ఎం ఎఫ్ పట్ల సవతితల్లి ప్రేమను ప్రదర్శించి అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీలో స్థానం ఇవ్వలేదని స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. భవిష్యత్తులో నియమించే అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఎ పి ఎం ఎఫ్)కు ప్రాతినిధ్యం కల్పించాలని ఢిల్లీబాబు రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతినిధి బృందంలో ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్, ఎపిఎంఎఫ్ నాయకులు ఐ. వెంకట్రామరాజు, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ( ఐ.జే .యు) ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వల్లూరు ప్రసాద్ కుమార్,పీతల అప్పాజీ కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

07.07_Thur-Tharanam 1-8.qxd 7/6/2024 6:26 PM Page 3



# జర్నలిస్టుల సమస్యలు సీఎం "చంద్రబాబు నాయుడు" దృష్టికి

**-రాజకీయాలలో, పరిపాలనలో స్వచ్ఛత విరాజిల్లడానికి జర్నలిస్టులే ముఖ్య పాత్ర**

**-పత్రికా స్వేచ్ఛను నియంత్రించడమంటే ఆ సమాజాన్ని అంధకారంలోకి నెట్టడమె..**

**- నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు**



న్యూఢిల్లీ, జూలై 06( తరణం ప్రతినిధి)జర్నలిస్ట్ కు జరుగుతున్న అన్యాయాన్ని వారి కష్టాలను దృష్టిలో పెట్టుకొని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్(ఎన్ ఎం ఆర్ ఎం) ఫౌండర్ %ు% ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలసి 28 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా డాక్టర్ బండి సురేంద్రబాబు మాట్లాడుతూ రాజకీయాల లోనూ, పరిపాలనలోనూ స్వచ్ఛత విరాజిల్లడానికి, పరుగెత్తే కాలంతో సమాంతరంగా ప్రజల ముంగిటికి వార్తలు అందించే విలేకరులు ప్రతి దినం ఎన్నో ఒడిదుడుకులను ,దాడులను, బెదిరింపులను ఎదుర్కొంటున్నారు అని కొందరు జైళ్ల పాలవుతున్నారు, మరికొందరు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు అని అన్నారు. పత్రికా స్వేచ్ఛ ప్రతీ సమాజానికి, వ్యక్తి జీవనానికి అత్యంత కీలకమైనది. దేశంలో కానీ, సమాజంలోకానీ పత్రికా స్వేచ్ఛను నియంత్రించడమంటే ఆ సమాజాన్ని అంధకారంలోకి నెట్టి వేయడం అని అన్నారు.జర్నలిస్టుల కు సంక్షేమం రక్షణ కల్పించడంలో పాత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులను కొత్త ప్రభుత్వం ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని కోరారు.జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని తెలియచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు డాక్టర్ బండి సురేంద్ర బాబు కృతజ్ఞతలు తెలియచేసారు.

# టిబి నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలంటే బి.సి.జి టీకా వేయించు కోవాలి.

**జనరల్ ఆసుపత్రి మదనపల్లి ఛాతీ వైద్య నిపుణులు డా.అమర్నాథ్ రెడ్డి.**

**ప్రెస్ క్లబ్ నందు పాత్రికేయుల కోసం ప్రత్యేఖ్య బిసిజి టీకా పంపిణీ.**







మదనపల్లి జులై 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :టిబి నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలంటే బి.సి.జి టీకా వేయించు కోవాలని జనరల్ ఆసుపత్రి మదనపల్లి ఛాతీ వైద్య నిపుణులు డా.అమర్నాథ్ రెడ్డి తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ఈ బిసిజి టీకా కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతున్నదని ఆరు ప్రామాణిక అంశాలు గల వ్యక్తులకు ఈ టీకా వేయాలని ఆరోగ్య సిబ్బంది కి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు పాత్రికేయుల కోసం ప్రత్యేఖ్య బిసిజి టీకా పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశామని జనరల్ ఆసుపత్రి టిబి విభాగం సూపర్ వైజర్ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అసోషియేషన్ అధ్యక్ష , కార్య దర్శులు సహకారంతోనే ప్రెస్ క్లబ్ లో జరగడానికి ప్రధాన కారణం అన్నారు. అధ్యక్షులు రమేష్ కి అసోషియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేస్తూ అందరూ పాలు పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులు బిసిజి టీకా వేసుకొని ప్రజలకు ఆదర్శంగా నిలబడి వాక్సిన్ మీద అవగహన కల్పించారని అభి నందించారు. 60 సంవత్సరాలు వయస్సు పైబడినవారు , 18 సంవత్స రాలు వయసు పై బడి షుగర్ వ్యాధి గ్రస్థులు, పొగ త్రాగేవారు, మూడు సంవత్సరాలు టిబి కొరకు మందులు మింగిన వారి కుటుంబ సభ్యులు, గడిచిన ఐదు సంవత్సరాల లో టిబి సోకిన వారు, బి.ఎమ్.ఐ 18 కన్నా తక్కువ ఉన్నవారు కచ్చితంగా ఈ బిసిజి వాక్సిన్ వేసుకోవాలని చెప్పారు. కాన్సర్ వ్యాధి గ్రస్థులు, ఎచ్.ఐ. వి వ్యాధి గ్రస్థులు, గర్భిణీ లేదా పాలు ఇచ్చు తల్లులు , ప్రస్తుతం టిబి వ్యాధి కొరకు మందులు మింగుతున్న వారు, గత మూడు నెలల లో రక్త మార్పిడి చేయించుకున్నవారు, ప్రస్తుతము అనార్యోగం తో ఆసుపత్రి లో ఉన్నవారు ఈ బిసిజి టీకా వేసుకో కూడదు అన్నారు. ఈ వాక్సిన్ వేసుకున్నవారు ఆ ప్రదేశం లో గోకడం గాని, రుద్దడం గాని ఎక్కువ సార్లు తుడవడం కానీ, కాపడం పెట్టడం కానీ చేయకూడదన్నారు.వాక్సిన్ వేసిన భాగం లో శుభ్రంగా మరియు పొడిగా ఉంచుకొని, ఆ గాయం త్వరగా మానటానికి గాలి తగిలేటట్లు చూసుకో వాలని ఈ వాక్సిన్ వేసుకోవడము వలన తక్కువ గా నొప్పి, వాపు, ఇంజెక్షన్ వేసిన బాగములో ఎర్రబడడం , కొంతమందికి జ్వరం, కొంతమంది కి అలసట ఏర్పడుతుందని , బయపడ వలసిన అవసరం లేదని వాక్సిన్ వేసుకున్న భాగం లో చిన్న బుడిపే , గడ్డలు ఏర్పడుతాయిని, బయపడ వలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మరియు వారి కుటుంబసభ్యులు , టిబి విభాగం సిబ్బంది దయాలన్, శాంతి, వనజ కుమారి, సచివాలయ హెల్త్ సెక్రెటరీ లు ఉ మాదేవి, జాన్సి , ఆశా నరసమ్మ పాల్గొన్నారు.

# బోరు వేశారు – శుభ్రత మరిచారు

**- రోడ్డుపై పేరుకుపోయిన మట్టి**

**- నీరు పడకపోవడంతో పట్టించుకోని అధికారులు**

**- అపరిశుభ్రతను తొలగించాలన్న మండల వాసులు**

**- వెంటనే చర్యలు చేపట్టాలన్న ప్రజలు**





ఒంటిమిట్ట జూలై 6 తరణం విలేఖరి రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయం వద్ద నీటి ఎద్దడి ఉండడంతో తిరుపతి తిరుమల దేవస్థానం ఆధ్వర్యంలో కడప చెన్నై ప్రధాన రహదారిపై గల పశువుల ఆసుపత్రి వెనుక వైపు జూలై 4వ తేదీ గురువారం బోరు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. 650 అడుగుల వరకు బోరు వేసినా కూడా నీరు పడకపోవడంతో బోరు వేయడం మానేశారు. బోరు వేయడంతో రహదారిపై నల్లటి మట్టి పేరుకుపోయి దుర్గంధంగా మారినది. బోరు వేసిన పరిసర ప్రాంతాలలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయము, వెలుగు కార్యాలయము, ఉపాధి హామీ కార్యాలయాలు ఉండడంతో అనునిత్యం మండల పరిధి నుంచి అనేకమంది కార్యాలయాలకు రాకపోకలు కొనసాగిస్తూఉన్నారు. మండల పరిధి నుండి కార్యాలయాలకు వస్తున్న సిబ్బందితోపాటు, గ్రామస్తులు, ప్రజలు రోడ్డుపై పేరుకుపోయిన దుర్గంధాన్ని తొలగించాలని అన్నారు. శుక్రవారం, శనివారం కురిసిన కొద్దిపాటి వర్షానికి రోడ్డు అపరిశుభ్రంగా మారిందని, కార్యాలయాలకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నామని వారు శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. పరిసర ప్రాంతాలలో నివాసం ఉన్న ప్రజలు కూడా నల్లటి మట్టిని తొలగించాలని కోరారు. ప్రస్తుతము సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న కారణంగా, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శుభ్రత చర్యలు చేపట్టాలని వారు కోరారు. అపరిశుభ్రతను సహించని టిటిడి అధికారులు, ఇలా బోరు వేసి రోడ్డుపైన పేరుకుపోయిన మట్టిని వదిలి వేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి కార్యాలయాలకు వస్తున్న ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్డుపై పేరుకుపోయిన అపరిశుభ్రతను తొలగించాలని కోరుతున్నారు.

# జనం మెచ్చిన నాయకుడు సుగవాసి

**కార్యకర్తలకు అండగా నిత్యం ప్రజాక్షేత్రంలోనే...**

**ఓడినా హామీల అమలుకు కృషి**





రాజంపేట.జూలై.6 (తరణం ప్రతినిధి) రాయచోటి వాసి సుగవాసి బాలసుబ్రమణ్యం సార్వత్రిక ఎన్నికలలో ఓటమిపాలైనా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ క్యాడర్ లో ఆత్మవిశ్వాసం నింపుతూ వారికి అండగా నిలబడుతూ అనతి కాలంలోనే ప్రజానాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం అభ్యర్థిని ప్రకటించడంలో అలసత్వం వహించడం, అప్పటికే ప్రత్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ప్రచార కార్యక్రమంలో ముందుండడం, సుగవాసి బాలసుబ్రమణ్యం రాజంపేట నియోజకవర్గానికి, పార్టీ క్యాడర్ కు కొత్త కావడం, అందరినీ కలుపుకొని పోవడంలో సమయం లేకపోవడంతో ఎన్నికల్లో పరాజయం పాలైనప్పటికీ అతి తక్కువ సమయంలోనే అత్యధిక ఓటు బ్యాంకు సాధించి ప్రజల మనసును గెలుచుకున్నారు. కాగా, ఓటమికి గల కారణాలు పట్ల విశ్లేషించుకుని ఆ దిశగా ప్రక్షాళన చేసేందుకు పావులు కదుపుతున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండేందుకు పార్టీ కార్యాలయాన్ని కూడా పెట్టడం జరిగింది. ఎన్నికలైన మరుదినం నుంచే ప్రజాక్షేత్రంలోకి వెళ్లి నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. టిడిపి అధినేత ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజంపేట నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు తన వంతు కృషి చేస్తున్నారు. ఎన్నికల హామీలలో భాగంగా రాజంపేటను జిల్లా కేంద్రం చేయడంతో పాటు వైద్య కళాశాల ఏర్పాటు చేయడం, అన్నమయ్య డ్యాం పునర్నిర్మాణం వంటి హామీలు తప్పకుండా అమలు చేస్తామని, మున్సిపాలిటీని గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి కూడా ఏర్పాటుచేసి రాజంపేట ను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కంకణ బద్ధులై ఉన్నామని ప్రతి సమావేశంలోనూ తెలియజేస్తూ రాజంపేట వాసులకు మరింత చేరువయ్యారు. స్థానికేతరుడు అన్న భావన నుంచి తమ నాయకుడిగా రాజంపేట ప్రాంత ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలను సందర్శించి సమస్యలను గుర్తించడమే కాక అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోతూ నిత్యం ప్రజలతో మమేకమవుతున్నారు. కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి వారికి అండగా ఉంటామని భరోసా కల్పిస్తున్నారు. అటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను కలిసి వారి అండదండలు పొందడంలో సఫలీకృతులయ్యారని చెప్పుకోవచ్చు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలు, రామోజీరావు వర్ధంతి వంటి కార్యక్రమాలతో పాటు పెంచిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆరు మండలాలలోనూ పాల్గొని పార్టీ అధికారిక కార్యక్రమాలలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం నుంచి ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు సజావుగా సాగేలా అధికారులకు సూచనలు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా తనదైన శైలిలో నడుచుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని పార్టీ క్యాడర్ ప్రశంసిస్తోంది. సౌమ్యుడు, నీతి–నిజాయితీ కలిగిన సుగవాసి బాలసుబ్రమణ్యం తన తండ్రి పాలకొండ్రాయుడను తలపించే విధంగా వ్యవహరిస్తూ నియోజకవర్గ ప్రజల హృదయాలలో అనతి కాలంలోనే సుస్థిర స్థానం సంపాదించుకున్నాడనడంలో అతిశయోక్తి లేదు.

# నూతన జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ రాయలసీమ విద్యార్థి, యువజనసమాఖ్య నేతలు



కడప, చిన్న చౌక్, జులై –06–(తరణం విలేఖరి)–కడపజిల్లా నూతన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన లోతేటి శివశంకర్కు గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.కడప కలెక్టరేట్ లో నూతన జిల్లా కలెక్టర్ ను గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య నేతలు హర్ష, శివ ప్రసాద్ లతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ వసతిగృహాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో జీవో నెంబర్ 1,42 అమలుకు చర్యలు తీసుకోవాలని, అవినీతి విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

07.07_Thur-Tharanam 1-8.qxd 7/6/2024 6:26 PM Page 4



# అధికారులు దృష్టికి వాటర్ సప్లై పైపులైన్లు సమస్య

### కొత్త పైపులైన్లు కు ఆమోదం

### ..వార్డు అధ్యక్షులు బొడ్డేడ మురళి



(అనకాపల్లి.జూలై 06,తరణం ప్రతినిధి)స్థానిక జీవీఎంసీ 80,వ వార్డు పాత 23వ వార్డు అధ్యక్షులు బొడ్డేడ మురళి చినరామస్వామి కోవెల వెనుక ఉన్న జీవీఎంసీ ఏర్పాటుచేసిన మినీ వాటర్ ట్యాంక్ నీటి కుళాయిల పైపులైన్లు దేవుడుతోట విల్లూరి అక్కయ్య నాయుడు గారి వీధి మొండెగూడెం విల్లూరి జోగి నాయుడు గారి వీధి పైపు లైన్లు పూర్తిగా పాడై ప్రజల వినియోగంలో లేకుండా పోవడం వల్ల నీటి సమస్య తీవ్రంగా ఉందని ఆ సమస్యను టిడిపి 80వ వార్డు అధ్యక్షులు బొడ్డేడ జోగినాయుడు దృష్టికి తీసుకువెళ్లగా సంబంధిత అధికారి ఏఈతో మాట్లాడి కొత్త పైపులైన్లు మంజూరు చేసి వెంటనే సమస్యను పరిష్కారం చేయవలసిందిగా ఆ ఏరియాలన్నీ తిరిగి ఏఈ కి సమస్యను జోగి నాయుడు చూపించి కొత్త టెండర్లు లో ఈ ఫైల్ మంజూరు చేసి ఈ ప్రాంత ప్రజల నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఏఈ కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు విల్లూరి రమణబాబు,బుద్ధ ఈశ్వరరావు సూరిశెట్టి రాముడు కాంగ్రేగుల బుజ్జి కర్రి శివ దాడి త్రినాద్ డి చిన్నోడు మహిళలు పాల్గొన్నారు.

# హౌసింగ్ అధికారులు పేదల సొంతింటి కలను నెరవేర్చాలి

### ఘనంగా హౌసింగ్ 46 వ ఆవిర్భావ వేడుకలు

### జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



ఆరుఅన్నమయ్య జూలై 6 (తరణం బ్యూరో)హౌసింగ్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పేదల సొంతింటి కలను నెరవేర్చాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు గృహ నిర్మాణ సంస్థ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిరుపేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయడంతో పాటు నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే దిశలో హౌసింగ్ అధికారులు పనిచేయాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఏర్పడి 46 సంవత్సరములు పూర్తయి రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్ డే ను నిర్వహించడం సంతోషదాయకమన్నారు. గృహ నిర్మాణ సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి చిత్తశుద్ధితో విధులు నిర్వహించి ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు సాధించిన ప్రగతిని అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో ప్రస్తుతము ప్రభుత్వము కేటాయించిన 100 రోజుల లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లాలో పనిచేయుచున్న హౌసింగ్ సిబ్బందిని ఆదేశించారు. రాబోయే రోజులలో గృహ నిర్మాణ సంస్థ మరింత ప్రగతిని సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ సందర్భంగా హౌసింగ్ అధికారులు, సిబ్బంది కేక్ కట్ చేసి జాయింట్ కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, హౌసింగ్ డిఈలు, ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగజ్జీవన్ రామ్ కు గ్రేటర్ రాయలసీమ విద్యార్థి, యువజన సమాఖ్య ఘననివాళి

### -సామాజిక విప్లవయోధుడు - హరితవిప్లవ పితామహుడు బాబు జగజ్జీవన్ రామ్

### -జగజ్జీవన్ రామ్ 38 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. ఎం. ఓబులేసు యాదవ్.



కడప, చిన్న చౌక్, జులై -06-(తరణం విలేఖరి)-జాతి అభ్యుదయంకోసం అహర్నిషలు కృషిచేస్తూనే చదువుకుంటున్న విద్యార్థి దశలోనే అనేక వివక్షతలను, అంటరానితనాన్ని, అవమానాలను ఎదిరించి పోరాడిన సామాజిక విప్లవయోధుడు, హరితవిప్లవ పితామహుడు బాబు జగజ్జీవన్ రామ్ అని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. ఎం. ఓబులేసు యాదవ్ కొనియాడారు. బాబు జగజీవన్ రామ్ 38వ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన నా సంస్కరణ సభలో ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ ఒక వైపు దేశ స్వాతంత్ర్యంకోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వంకోసం, అణగారిన వర్గాల హక్కులకోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ సవ్యసాచి, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని తెలిపారు. జాతి జనులను విద్యావంతులుగా, ఆత్మాభిమానం కలవారిగా చేయాలన్నదే తన లక్ష్యంగా ఆయన ముందుకు సాగారని అన్నారు.లాహోర్లో 1929 డిసెంబర్ 1న జరిగిన కాంగ్రెస్ మహాసభలో పాల్గొంటూనే ఆయన మరోవైపు దళిత జాతీయ సమావేశాన్ని నిర్వహించారనితెలిపారు. మన దేశంలో జగ్జీవన్ రామ్ ను వరించినంతగా మంత్రి పదవులు మరెవరినీ వరించలేదని అన్నారు.ఆయన రాజకీయ జీవితంలో విశిష్టమైన ఘటనలు కొన్ని తరచిచూస్తే 1967నుండి 1970లో ఆహార, వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత మండలాలను అభివృద్ధిచేసి మొదటిసారి భారతదేశం ఆహార స్వయంప్రతిపత్తి సాధించే విధంగాచేసి దేశాన్ని కరువు బారినుండి కాపాడారు. 1971 నుండి 74లో రక్షణశాఖ మంత్రిగా పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ ను విముక్తి చేసి, పాకిస్తాన్ సేనలు బేషరతుగా లొంగిపోయేలా చేశారు. సమర్థవంతంగా రిజర్వేషన్ల అమలు దళితుల హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలుచేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరపురానిది. రిజర్వేషన్లను సమర్థవంతంగా అమలుచేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. జాతి అభ్యుదయం కోసం అవిరళ కృషిచేస్తూనే 78 ఏళ్ల వయస్సులో 1986లో జులై 6 న ఆయన పరమపదించారు. దళిత ప్రజలందరూ ఐకమత్యంతో విద్యను ఆయుధంగా మలచుకొని అర్థిక స్వావలంబన సాధించి, ఆత్మగౌరవంతో బతకటానికి కృషిచేయడమే ఆయనకు జాతి సమర్పించే నిజమైన నివాళి అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దళితమిత్ర సంఘం రాష్ట్రఅధ్యక్షులు కైపు రామాంజనేయులు, జి ఆర్ ఎస్ వై ఎఫ్ నాయకులు శివ ప్రసాద్, సాయి,ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాజశేఖర్ రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రసన్న, దళితమిత్ర విద్యార్థిసంఘం నేత ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట.

### పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో

### పాల్గొన్న మాజీ ఉప సర్పంచ్



కమలాపురం, జూలై 6(తరణం విలేఖరి)కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని తూర్పు గండ్లురి కాలనీలో పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన వేడుకను ఆకాలనీ వాసులు భక్తిశ్రద్ధలతో శనివారం నిర్వహించారు.విగ్రహ ప్రతిష్టాపనకు ముఖ్యఅతిథిగా మాజీ ఉపసర్పంచ్ మీగడ (తిప్పాయపల్లె) రామసుబ్బారెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన వేడుకను తూర్పు గండ్లూరు కాలనీవాసులు ఘనంగానిర్వహించారు. మహిళలు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన అనంతరం విచ్చేసిన భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మెరిన్ ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షులు కిషోర్ రెడ్డి,ఎస్టి కాలనీకి చెందిన సాయి కుమార్ ఆ కాలనీవాసులు పాల్గొన్నారు.

# మంత్రి నారాయణ నివాసంలో ప్రారంభమైన ప్రత్యేక సమావేశం

### మంత్రి నివాసానికి చేరుకున్న మంత్రి, ఎమ్మెల్యేలు, అధికారులు





నెల్లూరు జూలై 6(తరణం బ్యూరో )రాష్ట్ర పురపాలక, పట్టణాశాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నివాసంలో... జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులతో ప్రత్యేక సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డితోపాటు శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కాకర్ల సురేష్ , కావ్య కృష్ణ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వర్ రావు, నెలవల విజయశ్రీ, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ ,టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్లు విచ్చేశారు. ముందుగా రాష్ట్ర మంత్రి ఆనంకు మంత్రి నారాయణ స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం...మంత్రి నివాసంలో... ప్రజాప్రతినిధులు, అధికారులతో నారాయణ ప్రత్యేక సమావేశాన్ని ప్రారంభించారు. ప్రధానంగా జిల్లా అభివృద్ధి, నెల్లూరు నగరంలో పెండింగ్ ప్రాజెక్టులు, స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్, అన్న క్యాంటీన్లు, టిడ్కో గృహాలు, ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డు, స్వర్ణాల చెరువు తదితర అంశాలపై చర్చించనున్నారు.

# పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి

### - ఎంపీడీవో జి ఎస్ రామచంద్ర



ఒంటిమిట్ట జూలై 6 తరణం విలేఖరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్టాప్ డయేరియా అనే అంశంపై ఒంటిమిట్ట మండల పరిధిలోని వెన్న పేరూరు ప్రాథమికోన్నత పాఠశాల ను శనివారం ఒంటిమిట్ట మండల ఎంపీడీవో జి ఎస్ రామచంద్ర ఆకస్మిక తనిఖీ నిర్వహించారు వారు డయేరియా పట్ల పిల్లలకు అవగాహన కల్పించారు. పారిశుధ్యం, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడమైనది. నీటి కాలుష్యం వల్ల మరియు అపరిశుభ్రత వల్ల కలుగు ఇతర వ్యాధుల గురించి కూడా పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు..మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. రుచి, సుచి గల నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని వారన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ తప్పక సరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఈవో పి ఆర్ డి కుమార రంగయ్య ఎంఈఓ వెంకట సుబ్బయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శీలా కుమారి ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాబిస్ వ్యాధి నివారణకు ముందస్తు టీకా.



కమలాపురం జూలై 6(తరణం విలేఖరి) ముందస్తుగా తమ పెంపుడు కుక్కలకు టీకాలు వేయించుకుంటే రేబిస్ వ్యాధి సోకదని పశు వైద్య శాఖ ఏడి ఉత్తయ్య పేర్కొన్నారు. శనివారం ప్రపంచ జూలోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రేబిస్ టీకాలను పెంపుడు కుక్కలకు వేశారు. ఈ సందర్భంగా ఉత్తయ్య మాట్లాడుతూ పెంపుడు జంతువుల నుండి పలు రకాల వ్యాధులు మనుషులకు సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. కావున యజమానులు తమకుక్కలకు ముందస్తుగా టీకాలు శేయస్కరం అన్నారు. కుక్కల నుండి రేబిస్,పందుల నుండి మేదుడు వాపు వ్యాధి,పక్షుల నుండి బర్డ్ ఫ్లూ, పశువుల, గొర్రెలు మేకల నుండి బ్రూసెల్లోసిస్,ఆంత్రాక్స్ వ్యాధులు సోకుతాయి అన్నారు. కావున పశు పోషకులు ముందస్తుగా టీకాలను తమ జంతువులకు వేయించుకోవాలని సూచించారు

07.07_Thur-Tharanam 1-8.qxd 7/6/2024 6:26 PM Page 5



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై శిక్షణ

శేరిలింగంపల్లి, జూలై 06 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ హఫీజ్ పేట డివిజన్ పరిధిలో గల హుడా కాలనీ మెయిన్ పార్క్ లో వాకర్స్ కు, మహిళ సంఘాల వారికి, కాలనీ వాసులకు సిపిఆర్ శిక్షణ కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో సిటిజన్ హాస్పిటల్, నల్లగండ్ల వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎమ్.శ్రీధర్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్, ఎమర్జన్సీ సర్వీసెస్ వారు విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ..మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవము గుండె. ఇది శరీరంలో ఛాతి, ఊపిరితిత్తుల మధ్య ఉంటుంది. గుండె ఆక్సిజన్, పోషకాలను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకు సరఫరా చేస్తుంది. అయితే మారిన జీవనశైలి, ఆహార అలవాట్ల వలన ప్రస్తుతం వయస్సు, లింగ భేదంతో సంబంధం లేకుండా చాలా మందిలో గుండె సంబంధిత సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉన్న యువతలో కూడా ఆకస్మిక గుండెపోటు రావడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్న విషయం, గుండె లోని రక్తనాళాలలో బ్లాకులు (పూడికల) వల్ల రక్తప్రసరణకు అవరోధం ఏర్పడుతుంది. ఈ కారణంగా రక్తాన్ని గుండె సరిగా సరఫరా చేయలేకపోతుంది. దీని ఫలితంగా గుండెపోటు (హార్ట్ ఎటాక్) వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) తెలిసి ఉండాలి. ఎవరైనా గుండెనొప్పితో ఇబ్బంది పడుతూ ఉంటే ఫస్ట్ ఎయిడ్ చేసేముందు అంబులెన్స్ కు ఫోన్ చేయాలి, తరువాత ఆస్పిరిన్ టాబ్లెట్ వేయాలి, అప్పుడు కరోనరీ ఆర్థరీస్ లో బ్లడ్ క్లాట్స్ అనేవి బ్రేక్ డౌన్ అవుతాయి. దాంతో బ్లడ్ ఫ్లోకి ఎటువంటి ఇబ్బంది కలుగదు. దీంతో ఎటువంటి ప్రాణహాని జరుగదు. ఒకవేళ మీరు డ్రైవింగ్ చేసే సమయంలో గుండె నొప్పిగా అనిపిస్తే వెంటనే డ్రైవింగ్ చేయడం ఆపివేయాలి, ఎప్పుడైతే హార్ట్ ఎటాక్ ఎదుర్కొన్న వ్యక్తి ఊపిరి తీసుకోలేక పోతున్నాడో లేక పల్స్ అందడంలేదో అప్పుడు సిపిఆర్ ప్రక్రియ చేయాలి. సి పి ఆర్ అంటే కార్డియో పల్మనరీ రెసస్కిటేషన్ ని ఎప్పుడైతే నిర్వహిస్తారో రక్త సరఫరా జరిగి కొంత సమయం ప్రాణాలతో ఉండగలరు. సిపిఆర్ నిర్వహించేటప్పుడు కేవలం మీ చేతులను మాత్రమే గట్టిగా పుష్ చేయాలి. ఛెస్ట్ మధ్యభాగంలో పుష్ చేసేటప్పుడు కొంత వేగంగా పుష్ చేయాలి, నిమిషానికి వంద నుండి నూట ఇరవై కంప్రెషన్ల వరకు చేయవచ్చు, ఇదే విధంగా అంబులెన్స్ వచ్చే వరకు లేదా మెడికల్ హెల్ప్ అందే వరకు చేయవచ్చు, ఇలా చేసి ప్రాణాలను కాపాడవచ్చు, కావున దీనిపై



ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండటం చాలా అవసరం అని తెలిపారు. గుండెపోటు లక్షణాలు, గుండెలో ఆకస్మికంగా నొప్పి రావడమే కాక, అది మెడ వరకు పాడుతుంది. ఆకస్మిక మైకము, వికారముతో చెమటలు పట్టి శరీరమంతా చల్లగ అయిపోతుంది, ఊపిరి తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతుంటారు, ఛాతిలో నొప్పి ప్రారంభమై ఎడమ చేయి, ఎడమ దవడ, కుడిచేతి వరకు ఈ నొప్పి వ్యాపిస్తుంది, గుండె సంబంధిత సమస్యలు ఉంటే, గుండె సాధారణం కంటే ఎక్కువ కొట్టుకుంటుంది అని తెలిపారు. ఆరోగ్యమే మహా భాగ్యము కావున ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలంటే మధుమేహం మరియు కొలస్ట్రాలను నియంత్రణలో పెట్టుకోవాలి. ధూమపానం, మద్యపానము, మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలి, నిత్య వ్యాయామం, నడక, మెడిటేషన్ ఒక నలభై నిమిషాలు చేయాలి, ప్రతి రోజు తాజా ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ ఫ్రూట్స్, నట్స్, డ్రై ఫ్రూట్స్, మొలకలతో పాటు పీచు, క్యాల్షియం అధికంగా ఉన్న ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. కనీసం ఐదు నుండి ఆరు గంటలు నిద్ర పోవాలి. ఈ విధమైన జాగ్రత్తలు తీసుకున్న యెడల గుండెపోటుకు దూరంగా ఉండవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ నాయకులు దశరధ రామయ్య, ప్రభాకర రావు, జగన్ యాదవ్, కాళేశ్వర్ రావు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ధర్మసాగర్, బాలరాజు, కుమారి, హస్పిటల్ ప్రతినిధి హరీష్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి శ్రేణులు




ఖానాపూర్ జులై 6(తరణం బ్యూరో )భారతదేశం యొక్క ఐక్యత సమగ్రత కోసం తన జీవితమంతా అంకితం చేసిన ఆదర్శ వ్యక్తి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీఅని దేశంలోని ప్రతి పౌరుడికిఆయన స్ఫూర్తని అన్నారు ఖానాపూర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జయంతి సందర్భంగా మొక్కలు నాటి ఆయనకు నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్ మండల ఉపాధ్యక్షులు ఎనుగందుల రవి పట్టణ ప్రధాన కార్యదర్శి కొండవేనీ రమేష్ మండల ప్రధాన కార్యదర్శి పెద్ది రమేష్ బూత్ అధ్యక్షుడు పరమేష్ గౌడ్ గట్టు శ్రీనివాస్ .అంగ చందు తదితరులు పాల్గొన్నారు

# మంచినీళ్లు తాగినందుకు ఓ యువకుడిని కొట్టి చంపిన హెరీటల్ సిబ్బంది





శేరిలింగంపల్లి, జూలై 06 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ మియాపూర్ లో ఉండే ఒక హొటల్ లో అడగకుండా మంచినీళ్లు తాగాడని చాకలి సాయిలు అనే యువకుడిని హెరీటల్ లో పనిచేస్తున్న సిబ్బంది కొట్టి చంపిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మెదక్ జిల్లా టెక్మల్ మండలం బోడ గట్టుకు చెందిన చాకలిసాయిలు (30) మీనా దంపతులకు ఇద్దరు కుమారులు మహి (6), కిరణ్ (4) ఉన్నారు. వీరు బీరంగూడాలో ఉంటూ మియాపూర్ లో ఇసుక అన్ లోడ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఇసుక ఖాళీ చేయడానికి వచ్చిన చాకలి సాయిలు పక్కనే వున్న హెరీటల్ లో నీరు తాగేందుకు వెళ్ళాడు. తమను అడగకుండా నీళ్ళేందుకు తాగావని హెరీటల్ లో పనిచేస్తున్న సిబ్బంది సాయిలుతో వాగ్వాదానికి దిగారు. అది కాస్తా పెద్దది కావడంతో హెరీటల్లో పనిచేసి వ్యక్తులు ఘర్షణకు దిగారు. ఆగ్రహంతో సాయిలుగొంతుకు టవల్ కట్టి బిగించి హత్యకు పాల్పడారు. దీంతో ఊపిరి ఆడక అతడు మృతి చెందారు. కాగా, ఈ ఘటన పై మియాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. పోలీసులు దార్యాప్తు చేస్తున్నారు.

# రెండో విడత గొర్రెల పంపిణీలలో డీడీలు కట్టిన గొల్ల కురుమల డీడీలు కొరకు ప్రభుత్వం మండల పశువైద్యాధికారికి దరఖాస్తులు చేసుకోవాలి

శేరిలింగంపల్లి, జూలై 06 (తరణం ప్రతినిధి):రెండో విడత గొర్రెల పంపిణీ కి డీడీ లు కట్టిన గొల్ల కురుమలకు తగిన న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ సలహాదారు బేరి రామచంద్ర యాదవ్ కుల ఆధ్వర్యంలో డీడీలు కట్టిన గొర్రె కాపరులకు గొర్రెల పంపిణీ అయినా సబ్సిడీతో నగదు బదిలీ అయినా చేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దుల్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి లకు రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్, ఎమ్మెల్య గడ్డం వివేక్ వెంకటస్వామీ, ప్రొఫెసర్ కోదండరాం సార్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్లకు, జేడీల, దగ్గరికి వెళ్లి ఎన్నో వినతి పత్రాలు అందజేయడం జరిగింది. దీనికి స్పందించిన మంత్రులు గొర్రెల కోసం కట్టిన డీడీలు వాపస్ ఇస్తామని హామీ ఇచ్చి కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, కాల్వ శ్రీనివాస్ యాదవ్, కడారి ఐలయ్య, చెగొండ రాజన్న యాదవ్, చిగుర్ల శ్రీనివాస్, గజ్జి రమేష్ యాదవ్, మధు యాదవ్, ఆవుల రాజు యాదవ్, సాయి ప్రసాద్ యాదవ్, నారాయణ యాదవ్, నరసింహులు యాదవ్, రామాంజి యాదవ్, వెంకట్ యాదవ్, సాంబయ్య యాదవ్ ల తో కలిసి టీంవర్క్ చేసిన ఫలితం లేకపోయింది డీడీలు కట్టిన గొర్రె గోపరుల సమస్య పరిష్కారంలో గొర్రెల పంపిణీ అయినా నగదు బదిలీ అయినా చేయాలని ఎన్నో ప్రయత్నాలు చేసి ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేసిన ప్రభుత్వం స్పందించి డీడీలు వాపస్ ఇస్తామని చెప్పరు. తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం కృషివల్లే మీకు కట్టిన డీడీలు వాపస్ ఇస్తామని చెప్పడం జరిగింది కావున వున్నా ఒక అప్లికేషన్ ఫామ్ఫామ్ ను నింపి దీనితో పాటు మీ బ్యాంక్ పాస్ బుక్, ఆధార్ కార్డు, డిడి రసీదు జిరాక్స్ లను జాతపరచి మండల








పశు వైద్యాధికారికి అప్పగిస్తే డీడీలు వాపస్ వస్తాయని సంబంధిత వివరాల కోసం మండల పశువైద్యాధికారి దగ్గర మీయొక్క సందేహాలు తెలుసుకోగలరని సంఘం నాయకులు కోరారు.

# గోల్కొండ బోనాల జాతరకు బేరి రామచంద్ర యాదవ్ కు ఆహ్వానం

శేరిలింగంపల్లి, జూలై 06 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నేతజినగర్ కు చెందిన బెరి రామచందర్ యాదవ్ కు ఆహ్వానం అందించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆషాఢ బోనాలు వైభవంగా మొదలవుతున్నాయని చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి మొదటి బోనం సమర్పణతో ఆషాఢ మాసంలో బోనాలు ప్రారంభమవుతాయని కమిటీ సభ్యులు అన్నారు. ఈ బోనాల మహోత్సవానికి బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ను ఆలయ కమిటీ సభ్యులు బి లక్ష్మణ్ యాదవ్, మామిళ్ళ రవి యాదవ్, శివా యాదవ్, ఉపేందర్ చారి, ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన తర్వాత లంగర్ హౌస్ నుంచి బోనాల తొట్టెల ఊరేగింపు ప్రారంభమై గోల్కొండ బడాబజార్, ఛోటా బజార్ మీదుగా కోటపై ఉన్న అమ్మవారికి ఆభరణాలను అందించడం, బోనాల సమర్పణ, తొట్టెల సమర్పణతో తొలి పూజ ముగుస్తుంధని అన్నారు. పట్టు వస్త్రాలు, బంగారు బోనం, తొట్టెల ఊరేగింపుతో లంగర్ హౌస్ నుంచి బోనాల ఊరేగింపు ప్రారంభమవుతుందని అన్నారు. నెల రోజుల పాటు జరగనున్న బోనాలు పండుగ మొదటి పూజ అట్టహాసంగా సాగుతుంది అని అన్నారు. లంగర్ హౌస్ నుంచి గోల్కొండ వరకు జరిగె బోనాల ఊరేగింపులో జనం పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..తరతరాల తెలంగాణ సాంస్కృతిక ఆధ్యాత్మిక అస్థిత్వానికి బోనాల పండుగ ప్రతీకగా నిలిచిందన్నారు. అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు రాష్ట్ర ప్రజలపై



ఎల్లవేళలా కొనసాగుతూనే ఉండాలని, సకాలంలో వర్షాలు పడాలని పాడిపంటలు బాగుండాలని రైతన్నలు బాగుండాలని రాష్ట్రం సుభిక్షంగా, దేశవ్యాప్తంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండే విధంగా దీవించాలని అమ్మవారిని ప్రార్థిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులుబి లక్ష్మణ్ యాదవ్, బి వెంకటేష్ యాదవ్, మామిళ్ళ రవి యాదవ్, శివ యాదవ్, ఉపేందర్ చారి, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మల పాఠ్యపుస్తకాల విడుదల విద్యార్థులకు పఠన ఆసక్తి కలుగుతుంది జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



జూలై 6(తరణం బ్యూరో ) బొమ్మల పుస్తకాల వలన విద్యార్థుల పఠనాసక్తి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రూమ్ టు రీడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో డీకోడబుల్ (బొమ్మల) పుస్తకాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పైజాన్ అహ్మద్ తో కలిసి ఆమె విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలోని దాదాపు తొమ్మిది వేల మంది విద్యార్థులకు బొమ్మల పుస్తకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఒకటి, రెండవ తరగతిలోని ప్రతి విద్యార్థికి తెలుగు చదవడం, రాయడం సులభతరం చేయడానికి బొమ్మల పుస్తకాలూ ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. పుస్తకాలను ఉచితంగా అందిస్తున్న రూమ్ టూ రీడ్ ఇండియా సంస్థ ప్రతినిధులను అభినందిస్తూ, ఆగష్టు నెలలో మండలానికి ఒకటి చెప్పున ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మోడల్ గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్ రెడ్డి, రూమ్ టూ రీడ్ ఇండియా సంస్థ రాష్ట్ర మేనేజర్ నరసింహ చారి, సంస్థ ప్రాజెక్టు అధికారులు నితిన్ కుమార్, ప్రవీణ్ కుమార్, గోనె రవి, అకడమిక్ మానిటరింగ్ అధికారి నర్సయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యాంప్రసాద్ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన..కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



శేరిలింగంపల్లి, జూలై 06 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని "ఏక్ పేడ్ మాకే నామ్" (ఒక మొక్క అమ్మ పేరు మీద) గౌతమీనగర్ మున్సిపల్ పార్కులో మొక్కను నాటిన బిజెపి నేత, కాలనీ ముఖ్య సలహాదారు కసిరెడ్డి భాస్కరరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ..ప్రతీ ఒక్కరు ఒక మొక్క మీ అమ్మ పేరు మీద నాటాలని, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడడం ప్రతీ ఒక్కరి బాధ్యతగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూనె సురేందర్, యాళ్ల శ్రీవాణి, అనూరాధ, బాలాజి, కవిత, స్వాతి, తనవ్, నవీన్, వెంకటేష్, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# సహకార దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



ఖానాపూర్ జులై 6(తరణం బ్యూరో ) అంతర్జాతీయ 102 వ సహకార దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం చైర్మన్ ఇప్ప సత్యనారాయణ రెడ్డి( శ్రీనివాస్ రెడ్డి ) జెండా ఆవిష్కరించారు శతాబ్ద కాలంగా రైతులకు ఇతరత్రా చిన్న వ్యాపారులకు అండదండగా ఉంటూ సహకారం అందించి ప్రజలతో,ప్రభుత్వాలతో మమేకమయ్యామని అన్నారు ఈ కార్యక్రమంలో సహకార సంఘ వైస్ చైర్మన్ కరిపే శ్రీనివాస్ డైరెక్టర్లు బిక్కి రాజన్న గణేష్ సీఈఓ ఆశన్నతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఘన నివాళులు..గోదావరి అంజిరెడ్డి



పఠాన్ చేరు, జూలై 06 (తరణం ప్రతినిధి):అందోల్ నియోజకవర్గంలోని జోగిపేట మున్సిపాలిటీలో జోగినాథ్ మందిరం వద అసెంబ్లీ కన్వీనర్ మఠం చెంద్రశేఖర్ ఆధ్వర్యంలో జోగిపేట మున్సిపల్ అధ్యక్షులు శివశంకర్ అధ్యక్షతన డాక్టర్ శ్యాం ప్రకాష్ ముఖర్జీ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొనీ ఆ మహనీయునికి నివాళులు అర్పించిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ని, కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్ నర్సింహారెడ్డి, ప్రభాకర్ గౌడ్, చర్యల రాములు, మున్సిపల్ కౌన్సిలర్స్, సంగారెడ్డి జిల్లా యువమోర్చా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, టేక్మాల్ మండలం అధ్యక్షులు రాజు, పుల్కల్ మండల్ అధ్యక్షులు పాండరి, వివిధ మండల అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలువ నరసయ్య ఐదో వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కొమ్ము అశోక్ యాదవ్, బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, జూలై 06 (తరణం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు స్వర్గీయులు కాలువ నరసన్న యాదవ్ ఐదవ వర్ధంతి వేడుకలని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, బేరి రామచందర్ యాదవ్ లు ఘనంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ బేరి రామచందర్ యాదవ్ యాదవ్ లు మాట్లాడుతూ..కాలువ నరసన్న యాదవ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి యాదవ ముద్దుబిడ్డ అన్నా అంటే నేనున్నా అంటూ వచ్చి ఆపదలో ఆదుకునే గొప్ప మనసున్న మనిషి కాలువ నరసన్న యాదవ్ తెలంగాణ రాష్ట్ర గొల్ల కురుమల కోసం ఊపిరి ఉన్నంతవరకు కులం కోసమే పని చేసి ఎన్నో సహకార సంఘాలు స్థాపించి సంఘాలను ఐక్యం చేసిన గొప్ప మహానుభావుడు అని ఈరోజు కరీంనగర్ లో స్థాపించిన అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులు మాజీ సర్పంచ్ గుండ్ర రాజన్న యాదవ్ అన్నగారికి కరీంనగర్ జిల్లా గొల్ల కురుమల అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మధు యాదవ్, ఆవుల రాజన్న యాదవ్, రమేష్ యాదవ్, శ్రీనివాస్



యాదవ్, అందెల సత్యనారాయణ యాదవ్, యాదవ సంఘం నాయకులు, బీసీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# కొత్త ట్రాఫిక్ రూల్స్ తో వాహనదారులకు హెచ్చరిక

## నిబంధనలు అధిక్రమిస్తే భారీ జరిమానా ఎస్పీ డా "జానకి షర్మిల

నిర్మల్ జులై 6(తరణం బ్యూరో ) దేశవ్యాప్తంగా జులై 1 నుంచి కొత్త చట్టాలు అమల్లోకి వస్తున్న తరుణంలో పోలీస్ ట్రాఫిక్ రూల్స్ లో వాహనదారులకు భారీ జరిమానాలతో హెచ్చరికలు జారీ చేసింది నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల మాట్లాడుతూ రోడ్డు నిబంధనలను అధిక్రమిస్తే కొత్త చట్టం పరంగా భారీ జరిమానా తో తో పాటు శిక్ష అమలు అవుతాయని అన్నారు ఈ మేరకు గోడప్రతులు నిబంధనపరంగా ఫోటోలు ప్రచురించి తెలంగాణ ట్రాఫిక్ పోలీస్ రూల్స్ పరంగా చిత్రాలను సూచించారు కొత్త రూల్స్ ప్రకారం హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే 1000 రూపాయలు డ్రంక్ అండ్ డ్రైవ్ 10,000 సిగ్నల్ జంప్ 5000 ట్రిపుల్ రైడింగ్ 1000 రూపాయలు మైన డ్రైవింగ్ 25000 సెల్ ఫోన్ తో డ్రైవింగ్ 5000 విథౌట్ సీట్ బెల్ట్ 1000 ఓవర్ స్పీడ్ 2000వేల చొప్పున భారీ నిబంధనలను ప్రకటించారు రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు రూల్స్ వ్యతిరేకతను కట్టుదిట్టం చేయడానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చట్టాలను రూల్స్ ను ప్రవేశపెట్టిందని అన్నారు రూల్స్ తూచా తప్పకుండా పాటించి ప్రమాదాల నివారణతో పాటు ప్రశాంత ప్రయాణం జరిమాన లేకుండా మెలగాలని ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ప్రజల్ని కోరారు




నిర్మల్ జిల్లా ఆయా పోలీస్ స్టేషన్లో సీఐ ఎస్ ఐ లతోపాటు పట్టణాల్లో గల ట్రాఫిక్ పోలీసులు పై నిబంధన లకు అనుగుణంగా మెలగాలని ఎస్పీ ఆదేశించారు

# సంపూర్ణ విద్యాభివృద్ధికి అందరు పాటుపడాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

## పెంబి మండల కేంద్రంలో అట్టహాసంగా నీతి అయోగ్ కేంద్రం ప్రారంభం

ఖానాపూర్ (పెంబి)జులై 6(తరణం బ్యూరో )ఆస్పిరేషన్ బ్లాక్, సంపూర్ణతా సంపూర్ణ విద్య అభివృద్ధికి అందరు సహకరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ ఆదేశించారు నీతీ ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా శనివారం పెంబి మండల కేంద్రంలో సంపూర్ణత అభియాన్ నితి ఆయోగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అట్టహాసంగా ప్రారంభించారు సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆస్పిరేషన్ బ్లాక్, సంపూర్ణతా అభియాన్ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తీ చేయాలని ఆదేశించారు. పెంబి మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించాలని, మండల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని సుచించారు. రాబోవు మూడు నెలల కార్యాచరణ లక్ష్యాలు, చేపట్టబోవు అభివృద్ధి పనులను గ్రామ సభల ద్వారా ప్రజలకు వివరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు పెంబి మండల కేంద్రంలో ప్రారంభ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగన్వాడి సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, సభా వేదిక వద్ద విద్యార్థులచే సంస్కృతీ, సంప్రదాయాలు ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలన్నారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు



తెలియజేసేలా ఫోటో ప్రదర్శన ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ డీఆర్డీవో విజయలక్ష్మి, డీఈవో రవీందర్ రెడ్డి, డీడబ్లూవో నాగమణి, డీపీవో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో గోవింద్, డీఎంహెచ్ వో ధన్ రాజ్, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఐసిడిఎస్ పిడి నాగమణి నీతి అయోగ్ నవీన్ ఈ ఈ పిఆర్ శంకరయ్య సలోమి రమేష్ కరుణాకర్ పెంబి మండల అధికారులు రమాకాంత్ చిక్యాల రత్నాకర్ రావు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు కర్నూలు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం నలుగురు మృతి

## వాహనదారులు అతివేగంగా ప్రయాణించరాదు
## మృతుల కుటుంబాలకు నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారారూ లక్ష ఆర్థిక సహాయం
## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన రాష్ట్రమంత్రి మండిపల్లి రాముడు
## ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి
## రాష్ట్ర రవాణా , యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అన్నమయ్య జూలై 6 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోనిచిత్తూరు కర్నూలు జాతీయ రహదారిపై కొండవాళ్ళపల్లి సమీపంలో శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదంజరిగింది. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు మృతి చెందారు.శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రామాపురం మండలం, చిట్లూరు గ్రామ కొండవాండ్లపల్లి సమీపంలో కారు, ట్యాంకర్ ఢీకొని జరిగిన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... కడప చిత్తూరు జాతీయ రహదారిలో వాహనదారులు అతివేగంగా ప్రయాణించడంతో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయన్నారు. వాహనదారులు అతివేగంగా ప్రయాణించి తమ ప్రాణాలకు హాని తెచ్చుకోరాదన్నారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాల మూలంగా ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా ఇకనుంచి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలన్నారు.ప్రమాదాల బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టులు, రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలను నడపడం చాలా ప్రమాదకరమని అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు.జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి వాహన ప్రమాదాలను అరికట్టే దిశగా పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలన్నారు.ప్రమాదం లో మృతి చెందిన వారి కుటుంబాల కు మండిపల్లి నాగిరెడ్డి మెమో రియల్ ట్రస్టు ద్వారా ఒక్క కుటుంభానికి 25 వేల రూపాయల చొప్పున రూ లక్ష తక్షణ ఆర్థిక సహాయం గా అందించారు.కడప-రాయచోటి ఘాట్లో సొరంగ మార్గంకడప-రాయచోటి ఘాట్ రోడ్డు నందు త్వరలో సొరంగం తవ్వి నాలుగు వరుసల రహదారి నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభించి ఈ ప్రాంతవాసుల చిరకాల కలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. సొరంగ మార్గం ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతంలో చాలావరకు ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. రాబోయే రోజులలో వాహనదారుల సమస్యలను పూర్తిగా పరిష్కరించడం జరుగుతుందన్నారు.

# వాహనదారులంతా విధిగా హెల్మెట్ ధరించాలి

## హెల్మెట్ వినియోగంతోనే ప్రాణాలకు రక్షణ ..పట్టణ ట్రాఫిక్ సిఐ పైడంనాయుడు




(అనకాపల్లి.జూలై06,తరణం ప్రతినిధి)ప్రాణాలను కాపాడే హెల్మెట్ ను వాహనదారులంతా విధిగా ధరించాలని పట్టణ సీఐ పైడంనాయుడు పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రజలంతా తప్పనిసరిగా పాటించాలని కోరుతూ స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్,రింగ్ రోడ్డు ప్రాంతాల్లో సీఐ పైడం నాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు ప్లకార్డులు చేతపట్టి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను పూర్తిగా పాటించి యువత విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు.హెల్మెట్లు ధరించాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకోకూడదని తెలిపారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదన్నారు.చిన్న చిన్న నిబంధనలను నిర్లక్ష్యం చేస్తే యువత విలువైన ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని పక్షంలో ట్రాఫిక్ రూల్స్ ఇకపై కఠినంగా ఉంటాయన్నారు. మారిన చలానా రేట్లను వివరించారు.రాంగ్ రూట్లో ప్రయాణం చేస్తే రూ.1700 జరిమానా ఉంటుందన్నారు. ట్రిపుల్ రైడ్ కు రూ.1200 జరిమానా విధిస్తామన్నారు. సాధారణ నేరానికి గతంలో జరిమానా రూ.100 ఉండగా ప్రస్తుత జరిమానా 500 కు పెంచడం జరిగిందన్నారు.రెడ్ లైట్ ఉల్లంఘనకు గతంలో 100 రూపాయలు కాగా ప్రస్తుత జరిమానా 500 రూపాయలు విధించే అవకాశం ఉ ందన్నారు.అథారిటీ ఆదేశాలను దిక్కరిస్తే గతంలో ఫైన్ 500 రూపాయలు ఉండగా ప్రస్తుత జరిమానా రూ.2000కు పెంచడం జరిగిందన్నారు.కాగా లైసెన్స్ లేకుండా ఎవరైనా వాహనాలు నడిపితే గతంలో ఉన్న 500 రూపాయలు జరిమానాను ప్రస్తుతం 5000 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు.అతివేగంగా వాహనం నడిపితే గతంలో 400 రూపాయలు జరిమానా ఉండగా ప్రస్తుతం వెయ్యి రూపాయలకు పెంచినట్టు తెలిపారు.హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే గతంలో వంద రూపాయలు ఉన్న జరిమానాను ప్రస్తుతం వెయ్యి రూపాయలకు పెంచడం జరిగిందన్నారు.మూడు నెలలకు లైసెన్స్ కూడా రద్దు అవుతుందని పేర్కొన్నారు. వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించకపోతే గతంలో ఉన్న 100 రూపాయలు జరిమానాను ప్రస్తుతం వెయ్యి రూపాయలకు పెంచినట్లు తెలిపారు.కాగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపితే గతంలో ఉన్న వంద రూపాయలు పెనాల్టీని ప్రస్తుతం 2000 రూపాయలకు పెంచడం జరిగిందని వెల్లడించారు.కాగా ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించి వాహనాలు నడిపిన వారికి పోలీసులు గులాబీ పూలు ఇచ్చి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# వ్యర్థాలను తొలగించేవారికి జీవన స్థితిగతులను మెరుగుపరచండి..

## జాతీయ కమిషన్ సభ్యులు పి పి వావ





నెల్లూరు జూలై 6(తరణం బ్యూరో )జాతీయ సఫాయి కర్మచారీల ( వ్యర్థాలను తొలగించేవారు ) జీవన స్థితిగతులను మెరుగుపరచడంతోపాటు, వారి ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత నివ్వాలని సఫాయి కర్మచారి జాతీయ కమీషన్ సభ్యులు డాక్టర్ పి పి వావ పేర్కొన్నారు. శనివారం నగరంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఇతర జిల్లా అధికారులతో సఫాయి కర్మచారుల అభివృద్ధి కి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై సఫాయి కర్మచారి జాతీయ కమీషన్ సభ్యులు డాక్టర్ పి పి వావ సమీక్షించారు.నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో పలు విభాగాల్లో పనిచేస్తున్న సఫాయి కార్మికులు, వారి సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ వివరించారు.ఈ సందర్భంగా సఫాయి కర్మచారి జాతీయ కమీషన్ సభ్యులు డాక్టర్ పి పి వావ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం పాటుపడే సఫాయి కర్మచారుల ఆర్థిక పురోభివృద్ధికి అందరం కలసి కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో సఫాయి కర్మచారులకు ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలన్నారు. వారి ఆరోగ్య భద్రత కు అత్యంత ప్రాధాన్యతనిచ్చి హెల్త్ కార్డుల మంజూరు, హెల్త్ ఇన్సూరెన్స్ పథకాలు అమలు చేయడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య పనులు చేస్తూ ప్రమాదవశాత్తు మరణిస్తే బాధితులకు పరిహారాన్ని 10 లక్షల నుంచి 30 లక్షల వరకు చెల్లించాలన్నారు. బ్యాంకులు రుణాల మంజూరులో సెక్యూరిటీ కొరకు సఫాయి కర్మచారులను ఒత్తిడి చేయరాదన్నారు. సఫాయి కర్మచారుల అభివృద్ధి కి నెల్లూరు నగరపాలక సంస్థ విశేష కృషి చేస్తున్నదని, ఇందుకుగాను నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ.. సఫాయి కర్మచారుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలు నెల్లూరు నగరంలో సక్రమంగా అమలు జరుగుతున్నాయని, జిల్లాలోని అన్ని పంచాయతీలలో ఇదే విధమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఇన్చార్జి డిఆర్ఓ పద్మావతి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

# కలుషిత ఆహారంతిని చికిత్సపొందుతున్న విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తున్న విద్యాశాఖధికారులు

**-ఘటన జరిగే వారం కావస్తున్న నిత్యం ఏసీలో ఉన్న విద్యాశాఖధికారులు పట్టించుకున్న పాపానాలు లేదు.**

**-రిమ్స్ డాక్టర్లు సరిగా వైద్యం చేయడంలేదు ఇతర మల్టీస్పెషాలిటీ హాస్పిటలకు వారిని తక్షణమే తరలించాలి.**

**-మైదుకూరు, కడప ఎమ్మెల్యేలు,మంత్రి, ఎమ్మెల్సీలకు ఫిర్యాదు**

**-పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న.**




కడప, చిన్న చౌక్, జులై -06-(తరణం విలేఖరి)-మైదుకూరు నియోజకవర్గం ఖాజీపేట మండల కేంద్రంలోఉన్న జిల్లా పరిషత్ బాలికలకు కలుషిత నీరుత్రాగడం,ఉ డకని మధ్యాహ్న భోజనం తినడంతో అస్వస్థతకు గురయ్యారని గత వారం రోజులనుండి చికిత్స పొందుతున్నప్పటికి ఒక్క విద్యాశాఖ అధికారి కూడా వెళ్లి విద్యార్థులను వాళ్ళ తల్లిదండ్రులను పరామర్శించిన పాపాన పోలేదని ప్రజాప్రతినిధులు స్పందించి రిమ్స్ నుండి ఇతర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు వారిని తక్షణమే తరలించాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న,జిల్లా కార్యదర్శి జి శ్రీనాథ్ యాదవ్ లు డిమాండ్ చేశారు. శనివారం పిడియస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. ఖాజీపేటలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కలుషిత ఆహారము తిని మొదట 15 మంది బాలికలు ఆసుపత్రిలో చేరారని రోజురోజుకు సంఖ్య పెరిగి ప్రస్తుతం 40 పైగా విద్యార్థినీలు ఏకంగా మూడు నుంచి నాలుగు వార్డులలో చేరడం జరిగిందని, ఈ ఘటన జరిగి వారం రోజులు కావస్తున్నప్పటికి జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లా సర్వజన ఆస్పత్రి రిమ్స్ కి వెళ్లి పరామర్శించలేదన్నారు.రిమ్స్ లో సరిగ్గా వైద్యం చేయడం లేదని స్వయానా విద్యార్థినీలు మరియు వారి తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నా అక్కడ ఉన్న డాక్టర్లు పట్టించుకోలేదని నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారన్నారు. అదే విద్యాశాఖధికారులు వారి బిడ్డలకు ఇలా జరిగితే ప్రభుత్వ ఆసుపత్రిలో వారం రోజులు పాటు చికిత్స చేపిస్తారా అని ప్రశ్నించారు. కావున ఇప్పటికైనా ఏసీలో ఉన్న విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల పైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిత్యం ఎయిడెడ్ పోస్టులు వ్యవహారంలో, ఓపెన్ పరీక్షలలో కోట్లాది రూపాయలు డబ్బులకు దాసోహం అయ్యారన్నారు. అసలు వాళ్లు విధులకు హాజరవుతున్నారో లేదో తెలియడం లేదన్నారు. ప్రధానంగా కడప డిప్యూటీ డిఈఓ రాజగోపాల్ రెడ్డి విధులకు హాజరు కావడం లేదన్నారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థినీలను మెరుగైన చికిత్సకోసం ఇతర మల్టీ స్పెషాలిటీ హాస్పిటలకు తరలించాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,ఆ ప్రాంత నియోజకవర్గ శాసనసభ్యులు సుధాకర్ యాదవ్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డిలకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

# ఘణంగా 102వ అంతర్జాతీయ సహకార దినోత్సవం.

## ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగస్తుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బ్యాంక్ రెడ్డప్ప.



మదనపల్లి జులై 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అంతర్జాతీయ 102 వ సహకార దినోత్సవం చౌడేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మరియు డిసిసి బ్యాంక్ చౌడేపల్లె బ్రాంచ్ వెంకటేష్ బాబు మరియు పాక్స్ సీఈఓ మునిరాజా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చౌడేపల్లి పర్సన్ ఇన్చార్జ్ హరిపుల్లా మరియు ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంక్ ఉ ద్యోగస్తుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బ్యాంక్ రెడ్డప్ప సహకార జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా రెడ్డప్ప మాట్లాడుతూ సహకార వ్యవస్థ గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు రైతులకు ఎంతో సహాయం చేస్తున్నదన్నారు. ముఖ్యంగా సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు రైతులకు తక్కువ వడ్డీ కి రుణాలు ఇస్తున్నాయిని ఇతర బ్యాంకుల కంటే డిపాజిట్లపై అధిక వడ్డీ ఇస్తున్నాయని గుర్తు చేశారు. నేడు సహాకార బ్యాంకులు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయి సిబ్బంది కష్టపడి రైతులకు సేవ చేయాలని కోరారు.ఇందులో భాగంగా చౌడేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇన్చార్జి హరిపుల్లా ను మర్యాద పూర్వకంగా సొసైటీ సీఈవో మునిరాజా, డీసీసీ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంక్ ఉద్యోగస్తుల యూనియన్ బ్యాంక్ రెడ్డప్ప లు కలసి దుశ్యాలువ, పూల మాల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, సూపర్వైజర్ ఆది మోహన్ రెడ్డి, విజయ్ కుమార్, గీత ప్రసాద్, మునిరాజా లు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో శేషాచలపతి నాయుడు సేవలు అమోఘం.

**మాజీ టౌన్ బ్యాంక్ ఛైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ కితాబు.**

**పార్టీ శ్రేణుల నడుమ ఘనంగా మాజీ కౌన్సిలర్ జన్మదిన వేడుకలు.**



మదనపల్లె జులై 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : తెలుగుదేశం పార్టీలో నిత్య కృషివలుడు మాజీ కౌన్సిలర్ శేషాచలపతి నాయుడని మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు నాదెళ్ల విద్యాసాగర్ కితాబునిచ్చారు.శనివారం శేషాచలపతి నాయుడు జన్మదిన వేడుకలు ఎన్టీఆర్ కూడలి తెదేపా మరియు జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఆయన మిత్రుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాదెళ్ల విద్యాసాగర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలో పేతానికి శేషాచలపతి నాయుడు సేవలు అమోఘమని, గతంలో కౌన్సిలరుగా ప్రజలకు నిర్విరామ సేవలు అందించారని కొనియాడారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్ఫూర్తిగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనను ఆదర్శంగా తీసుకుని ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఆయన పని చేస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా గెలుపులో ఆయన తనవంతు పాత్ర పోషించారన్నారు.తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్న శేషాచలపతి నాయుడు ఆ భగవంతుడు ఆశీస్సులతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాదెళ్ల శివన్న, జోళపాళ్యం దేవేంద్ర (చిన్ని), కట్టా దొరస్వామి నాయుడు, షంషీర్, బోనాల ఉమేష్, ప్రభు, మార్పురి గగన్, ప్రభాకర్, ప్రణవ్ రాయల్, హొటల్ శంకర, రామాపురం శీనా, బండి అమర, ముద్దుకృష్ణ నాయుడు, సాయి, కురబ సంఘం శివ, రెడ్డి శేఖర్, మేస్త్రి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

### -వైఎస్ఆర్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శివశంకర్ లోతేటి



కడప, జూలై (తరణం బ్యూరో) 6 : రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సమన్వయ సహకారంతో, జిల్లా ప్రజల అభిమానంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తామని వైఎస్ఆర్ జిల్లా నూతన కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు.శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న ఆయన.. కలెక్టర్ ఛాంబర్ లో వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా.. ఉదయం 11 గంటల సమయంలో వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారుల సహకారంతో.. కలెక్టర్ గా.. కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను.. ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా కృషి చేస్తానని ఈ



సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం పలువురు జిల్లా అధికారులు, ప్రముఖులు, పాత్రికేయులు, తదితరులు పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికి జిల్లా కలెక్టర్ కు తమ అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్, పలువురు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కోదండ రాముడిని దర్శించుకున్న నూతన కలెక్టర్





ఒంటిమిట్ట జూలై 6 తరణం విలేఖరి రెండవ అయోధ్యగా విరాజిల్లు చున్న కడప జిల్లా ఒంటిమిట్ట కోదండ రామాలయమును శనివారం నూతనంగా కడప జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన లోతేటి శివశంకర్ సతీసమేతంగా ఏకశిలపై వెలిసిన సీతారామలక్ష్మణ మూర్తులను శనివారం దర్శించుకున్నారు. టిటిడి అధికారులు ఆలయ మర్యాదలతో వారికి సాంప్రదాయక బద్ధంగా స్వాగతం పలికారు. తొలుత వారు స్వామివారి బలిపీఠానికి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వీణా రాఘవాచార్యులు, మనోజ్ కుమార్ స్వామివారికి పూజలు నిర్వహించారు. వారిని రంగం మండలంలో కూర్చుండబెట్టి శాలువ గప్పి పుష్పమాలవేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ విశిష్టతను వారికి తెలియజేశారు. వారు ఆలయ శిల్ప సంపదన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ టిటిడి సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత,

కడపజులై 06(తరణం విలేకరి) పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ తమ తల్లిపేరు మీద ఒక మొక్కను నాటాలని కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డిలు పిలుపునిచ్చారు. దేశప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు కడప నగరపాలక సంస్థ నిర్వహించిన తల్లి పేరుతో మొక్క నాటే కార్యక్రమంలో భాగంగా ఈరోజు కడప సబ్ జైల్ సమీపంలోని క్లీన్ కడప వనంలో కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డివారి తల్లి హేమలత పేరుమీద, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారిమాధవి వారితల్లి లక్ష్మి పేరుమీద, కమలాపురం శాసన సభ్యులు పుత్తా చైతన్య రెడ్డి వారి తల్లి సరళమ్మ పేరు మీద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. వర్షాలు కురవాలన్నా, పంటలు బాగా పండాలన్నా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటిని వాటిని వృక్షాలు అయ్యేంత వరకు పరిరక్షిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ జి.సూర్య సాయిచంద్ ప్రవీణ్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డిలు, టిడిపి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బత్యాల జన్మదినం సందర్భంగా పేదలకు ఉచితంగా ఇంటి స్థలాలు

### సొంత డబ్బులతో 3.5 ఎకరాలలో ప్లాట్లు వేస్తున్న వైనం

రాజంపేట/రైల్వే కోడూరు.జులై.6 (తరణం ప్రతినిధి)మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి, రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ బత్యాల చెంగల్ రాయుడు 69వ జన్మదినాన్ని పురస్కరించుకుని రైల్వే కోడూరు మండలంఉర్లగడ్డపోడు అరుంధతివాడలోని పేదలకు ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున ఇంటి స్థలాన్ని అందజేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా తన సొంత డబ్బులతో 3.5 ఎకరాల భూమిని కొనుగోలు చేసి ప్లాట్లు వేసి పేదలకు అందజేసేందుకు ఫ్లాట్లను సిద్ధం చేస్తున్నారు.తన జన్మదినం సందర్భంగా పేదలకు అందజేయడానికి సిద్ధం చేస్తున్న స్థలాన్ని ప్లాట్లను శనివారం బత్యాల చెంగల్ రాయుడు ఉర్లగడ్డ పోడు అరుంధతి వాడను సందర్శించి అక్కడ జరుగుతున్న ప్లాట్ల పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్లగడ్డ పోడు అరుంధతివాడలో ఇల్లు లేని వారిని గుర్తించి తన జన్మదినం సందర్భంగా వారికి తన సొంత డబ్బులతో భూమిని కొనుగోలు చేసి ఒక్కొక్కరికి మూడు సెంటు చొప్పున ఇళ్ల స్థలాలను ఉచితంగా



అందజేస్తున్నానని తెలిపారు. అందులో భాగంగానే ఇక్కడ జరుగుతున్న ప్లాట్ల పనులను పరిశీలించానని తెలిపారు.వీలైనంత తొందరగా ఇంటి స్థలాలను రెడీ చేయాలని గ్రామ పెద్దలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రమాదాలను నివారించండి

### అవగాహన కొరకు రోడ్ షో




కడప, జూలై 6 (తరణం ప్రతినిధి )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి-జి. శ్రీదేవి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి-ఎస్.బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు "ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ చేసింది మొదలగు అంశాల అవగాహన కొరకు రోడ్ షో" గోకుల్ లాడ్జి నుండి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప వన్ టౌన్ సిఐ భాస్కర్ రెడ్డి, కోర్టు కానిస్టేబుళ్లు మహేష్ కిరణ్, ఇతర కానిస్టేబుల్ లో, పార లీగల్ వాలంటరీలు సురేష్ సహాయం, శ్రీనివాసులు, ఈశ్వరయ్య, చిన్న గురవయ్య, లక్ష్మీ భవాని, వెంకటసుబ్బయ్య, కోర్టు సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యాన్ని చేరండి



కడప, జూలై 6 (తరణం ప్రతినిధి )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి- జి. శ్రీదేవి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి - ఎస్. బాబా ఫక్రుద్దీన్, కడప శాశ్వత లోక్ అదాలత్, పబ్లిక్ యుటిలిటీ సేవలు చైర్మన్ స్వర్ణ ప్రసాద్ న్యాయ సేవా సదన్ కడప నందు "ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా (హెల్మెట్) ఉపయోగించడంపై హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ చేసింది మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యాన్ని చేరండి, హెల్మెట్ వాడకం సురక్షితం, హెల్మెట్ వాడకపోవడం చట్టరీత్యా నేరము, మనల్ని మన కుటుంబాన్ని రక్షించుకోవాలి అంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలి, మనము హెల్మెట్ వాడి నలుగురికి ఆదర్శంగా ఉండాలి, ఐ ఎస్ ఐ మార్క్ గల నాణ్యమైన హెల్మెట్లను వాడాలి, హెల్మెట్ ధరించడం పై అవగాహన పెంచుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీలు, ఎన్జీవోలు, వైద్యాధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు కేసులకు సంబంధించి ప్రత్యేక లోక్ అదాలత్

కడప, జూలై 6 (తరణం ప్రతినిధి) సుప్రీంకోర్టులో పెండింగ్ ఉన్న కేసుల పరిష్కారం కోసం 2024 జూలై 6 వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్ ను న్యాయ సేవ సదన్ కడప నందు నిర్వహించారు. కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి- జి శ్రీదేవి ఆధ్వర్యంలో కడప శాశ్వత లోక్ అదాలత్ మరియు పబ్లిక్ యుటిలిటీ సేవలు చైర్మన్- స్వర్ణ ప్రసాద్, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి- ఎస్.బాబా ఫక్రుద్దీన్ ప్రత్యేక లోక్ అదాలత్ కు ప్రిసైడింగ్ అధికారులుగా వ్యవహరించారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ నందు కక్షిదారులు మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.




OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.